# ముహూర్తబలం

## – వులాపు బాలకేశవులు

పెరట్లో పూజ పూర్తి చేసుకుని ఇంట్లోకి వస్తున్న బామ్మగారికి శరత్ లోపలకి వస్తూ కనిపించాడు. ఆవిడ ముఖంలో వెయ్యి కాంతులు.

''రాబాబూ రా!'' ఆప్యాయంగా అంటూ సోఫా చూపించింది.

''కులాసానా బామ్మగారూ'' చిరునవ్వుతో అడిగాడు శరత్.

''ఆ! నాకేంనాయనా బానేవున్నాను. ఉండు కోడలికి చెప్పి వస్తా.'' అంటూ వంటింటివైపు నడిచింది.

శరత్ టీపాయ్ మీదవున్న పేపర్ అందుకున్నాడు. కాలక్షేపానికి పేపర్ పట్టుకున్నా అతను శ్రావ్య అడుగుల చప్పుడు కోసం ఎదురు చూస్తున్నాడు.

అత్తగారు వస్తూనే ''బాగున్నావా బాబూ! అమ్మ, నాన్న అంతా కులాసానా? భుజం చుట్టూ కొంగు కప్పుకుంటూ అడిగింది.

''ఆ! బావున్నారండి! ఆఫీస్ పనిమీద కేంప్‌కి వచ్చాను ఉదయమే. అంతకంటే అత్తగారితో ఏం మాట్లాడాలో తోచలేదు శరత్‌కి.

''అదేమిటి బాబూ! ఇక్కడ దిగొచ్చుగా.'' ఆప్యాయంగా అంది.

''ఫర్వాలేదు. మీకెవరికీ ఇబ్బంది లేకుండా...'' నసిగాడు. అతని మనసు శ్రావ్యకోసం ఎదురుచూస్తోంది. 'ఎంతకీ కనపడదేం?' అత్తగార్ని అడగటానికి మొహమాటం.

అతని మనసు తెలుసుకున్నట్టుగా ఆవిడ అంది ''శ్రావ్య కాలేజీకి వెళ్ళింది బాబూ! ఇంకో గంటలో వచ్చేస్తుంది.''

''అ..లా...గా'' అతను నిరుత్సాహంగా అన్నాడు.

''టిఫిన్ తీసుకో బాబూ'' అంటూ వేడివేడిగా ఉప్మా ప్లేట్ అందించింది బామ్మగారు.

''ఇప్పుడే అయిందండీ. వద్దు.''

''కొంచెమేగా తీసుకో. అయినా అదేమిటి బాబూ ఎవరో పరాయివాళ్ళనుకున్నావా? అత్తగారిల్లుంచుకుని హోటల్‌లో దిగటం ఏమిటి?'' ప్రేమగా మందలిస్తున్న బామ్మగార్కి శరత్ చిరునవ్వే సమాధానం అయింది.

ఫోటో ఆల్బమ్ తెచ్చి అందిస్తూ... ''చూస్తుండు బాబూ! మొన్ననే పెళ్ళి ఫోటోలు వచ్చాయి.'' అంటూ రాజ్యం ఆల్బమ్ అందించింది.

ఆల్బమ్‌లో ఒకో పేజీ తిప్పుతూంటే శ్రావ్యని తన ఫ్రెండ్ పెళ్ళిలో చూడ్డం, వచ్చి తల్లిదండ్రులకి చెప్తే వెళ్ళి మాట్లాడ్డం, మరో నెలలోనే పెళ్ళి జరిగిపోవడం గుర్తుకొచ్చింది. అయితే పెళ్ళయిన మర్నాడే కార్యం అనుకున్నారు. సరిగ్గా అదేరోజు మధ్యాహ్నం శ్రావ్య దూరపు బంధువులెవరో చనిపోయారని తెలియడంతో ఆ శుభముహూర్తం కాస్తా వాయిదా పడింది. ఆ తర్వాత మరో వారం రోజులకే ఆషాఢం. ఆ నెలలో పనికిరాదన్నారు.

''వీలు చూసుకొని మంచి ముహూర్తం పెట్టించండి.'' అని శరత్ తండ్రి ఉత్తరం వ్రాసినా శ్రావ్య బి.కామ్. ఫైనలియర్ ఎగ్జామ్స్ ఇంకా రెండు నెలలే వుండడంతో శ్రావ్య తండ్రి వాయిదా వేస్తూ వస్తున్నాడు. ఆ పరీక్షలు కాస్తా అయిపోతే, కార్యం జరిపించేసి, కాపరానికి పంపించాలని ఆ దంపతుల ఆలోచన. అందుకే పరీక్షలయ్యేవరకూ ఏదో ఒక నెపంతో వాయిదా వేస్తూ వస్తున్నారు.

కానీ శరత్ పెళ్ళి చేసుకున్నా భార్య కనీసం పట్టుమని పది నిమిషాలు కూడా తనతో ఫ్రీగా మాట్లాడింది లేదు. పెళ్ళి కాగానే, ఆ తంతు ముగించుకుని శ్రావ్యని తనతోపాటే తీసుకువెళ్ళిపోవాలనుకున్న శరత్‌కి ఆశాభంగమే ఎదురయ్యింది. పెళ్ళి అయిపోగానే, 'ఉత్తరం వ్రాయి' అని చెప్పి వెళ్ళిన శరత్‌కి నెల తిరిగినా భార్య దగ్గర నుండి ఒక్క ఉత్తరం రాకపోయేసరికి కావాలనే కేంప్ వేయించుకుని ఆఫీస్ పని మీద వచ్చాడు. తీరా ఇంటికి వస్తే, లేదని, మళ్ళీ నిరుత్సాహం. ఈసారి ఎలాగైనా అటో, ఇటో తేల్చుకొని వెళ్ళాలి. స్థిరంగా అనుకున్నాడు.

''కాఫీ తీసుకో బాబూ.'' బామ్మగారి మాటలకి ఈలోకంలోకి వచ్చాడు. ''ఫోటోలు బాగా వచ్చాయి కదు బాబూ! పెళ్ళి కేసెట్ కూడా బాగా వచ్చింది చూస్తావా?''

''మా కేసెట్ చూశాను కదండీ! మరోసారి చూస్తాను ఇది. నేను వెళ్తాను. కాలేజీలో కలుస్తాలెండి తనను.'' అంటూ లేచాడు. ఉంటే బామ్మగారు కేసెట్ వేసి చూడమంటుందేమోనని, తనకి శ్రావ్యని ఎప్పుడెప్పుడు చూద్దామా అని వుంటే... తన ఆత్రం ఇక్కడెవరికీ పట్టినట్లులేదు.

''ఇద్దరూ కల్సి భోజనానికి ఇక్కడికే వచ్చేయండి బాబూ.'' వెనక నుండి ఆవిడ అంటున్న మాటలు శరత్‌కి ఏదో హెచ్చరికగా అనిపించాయి. అంటే తన మనవరాల్ని ఎక్కడ్కైనా ఎత్తుకొని పోతాడనా! తెలివైన బామ్మే! హోటల్‌లో దిగిందే అందుకు. ఇంట్లో ఫ్రీగా వుండదనే.

శోభనం వాయిదా వేస్తూ వచ్చిన వాళ్ళకి తను ఓ గుణపాఠం చెప్పాలి అనుకున్న శరత్ కారుని స్పీడ్‌గా కాలేజ్‌వైపు పోనిచ్చాడు.

• • •

''మీకోసం ఎవరో వచ్చారు మేడమ్. స్టాఫ్ రూమ్‌లో కూర్చున్నారు.'' అటెండర్ వచ్చి చెప్పడంతో శ్రావ్య రాస్తున్న నోట్స్ ఆపేసి స్వప్న చేతికి బుక్స్ ఇచ్చేస్తూ... ''ఇప్పుడే వస్తాను.'' అని చెప్పింది. నాకోసం ఎవరొస్తారబ్బా. ఆలోచిస్తూ స్టాఫ్ రూమ్‌లో అడుగుపెట్టిన శ్రావ్యకి ఫేంట్ జేబుల్లో చేతులు పెట్టుకుని బయటకి చూస్తూ నిలబడ్డ శరత్ కనిపించాడు. ఒక్క క్షణం గుండె చిత్రంగా కొట్టుకుంది శ్రావ్యకి. ఇలా కాలేజీకి వచ్చెయ్యడమేనా! ఎవరైనా చూస్తే ఆట పట్టించి... ఏడిపించరూ...

అడుగుల చప్పుడుకి ఇటుతిరిగిన శరత్ శ్రావ్యని చూస్తూనే మనసులోని కోపం అంతా ఎగిరిపోయింది. తెల్లటి షిఫాన్ చీరలో, తలంటుకున్న పొడుగాటి జడ. జడలో విచ్చుకున్న తెల్లటి మల్లెపూల

అప్పుడే విరిసిన రోజా మొగ్గలావుంది శ్రావ్య. పల్చటి పమిటలో నుండి, 'నీకేమైనా చేసే హక్కువుంది', అని సవాలు చేస్తూ మంగళసూత్రాలు కంటపడ్డాయి శరత్‌కి.

''ఏంటి... ఇలా వచ్చారు?'' బెదురుగా అడిగింది. తను వచ్చాడన్న సంతోషం ఆమె ముఖంలో ఎక్కడా కనపడకపోవడంతో మర్చిపోయిన కోపం రెట్టింపయి తిరిగి వచ్చింది అతనికి. ''నేనెవరో గుర్తున్నానా?'' పళ్ళు బిగువున అడిగాడు.

''అవేం మాటలు?'' కళ్ళలో నీరు తిరగడంతో చూపులు తిప్పుకుంటూ అంది.

''మరి, ఒక్క లెటర్ అయినా రాశావా? అసలు నేనొకడ్ని వున్నానని గుర్తుందా నీకు? కాలేజీలు, ఫ్రెండ్సు అంటూ... ఇక్కడ హాయిగా వున్నావన్నమాట.'' రూమ్‌లోకి ఎవరో రావడంతో అతను ఆపేశాడు. ''పద. బయటకు వెళ్ళి మాట్లాడుకుందాం.'' అతని ఆర్డర్‌కి తిరుగు లేదన్నట్లు వుంది.

అతని వెనకాలే నడుస్తూ- ''మరి బుక్స్ ఫ్రెండ్స్ దగ్గర...''

''మరేం పర్లేదు, వుండనీ.'' అతని కోపానికి వస్తున్న దుఃఖాన్ని బలవంతాన ఆపుకుంటూ అతని వెంట నడిచింది.

కారు డోర్ తీసి... ''ఎక్కు...' అనబోతూ శ్రావ్య ముఖం చూసిన శరత్‌కి ఒక్కసారిగా జాలి ముంచుకొచ్చింది.

''వెళ్ళు. వెళ్ళి చెప్పేసి బుక్స్ తెచ్చుకో.'' అన్నాడు.

అన్నదే చాలన్నట్లు వడివడిగా క్లాస్‌రూమ్ వైపు పరుగు తీసింది శ్రావ్య.

వెనక నుండి చూస్తున్న శరత్ మనసు తీయగా మూల్గింది. ఈ అందం తన సొంతం కావడానికి ఇంకా ఎన్నిరోజులు వేచివుండాలో... నెవర్... ఇవాళ ఏమైనా సరే తనదాన్ని చేసుకోవాలి.

బుక్స్ చేత్తో పట్టుకొని గబగబా వచ్చి కూర్చుంది శ్రావ్య కార్లో.

తనూ కూర్చుని డోర్ వేస్తూ 'పాపం! బాగా భయపడినట్లుంది.' అనుకున్నాడతను.

బుక్స్ చివర్లను చేత్తో రాస్తూ వుండిపోయింది శ్రావ్య.

''శ్రా..వ్యా...'' మృదువుగా పిల్చాడు శరత్.

పలకలేదు.

ఎడమచేత్తో శ్రావ్యను దగ్గరికి తీసుకుని గుండెలకానించుకుంటూ... ''కోపం వచ్చిందా? సారీ! కోపంలో ఏదో అనేశాను. నువ్వే చెప్పు. ఒక్క లెటర్ కూడా రాయలేదు. కోపం రాదామరి...''

మృదువుగా మెల్లగా అడుగుతున్న శరత్‌ని ఈసారి ధైర్యంగా తలెత్తి చూస్తూ, ''నాకు లెటర్స్ రాయడం



చేత కాదు. అందుకే...'' అంటూ ఆగిపోయింది.

అతను ఆమె చెయ్యి నొక్కుతూ- ''నీకోసం కేంప్ వేయించుకుని ఇంతదూరం వచ్చాను తెలుసా.'' అన్నాడు.

''నిజ్జం!'' పత్తికాయల్లా కళ్ళు చేసి అడుగుతున్న శ్రావ్యని చూస్తే ఆక్షణమే దగ్గరకు లాక్కుని నలిపెయ్యాలనిపించింది.

కాంధారి హోటల్ లోపలికి కారు పోనిస్తుంటే ఉలిక్కిపడింది శ్రావ్య. అతను కారు పార్క్ చేసి, ''పద...'' అన్నాడు.

'ఎవరైనా చూస్తే...' ఆమెలోని సభ్యత, సంస్కారం భయపెట్టేస్తున్నాయ్.

లిఫ్ట్‌లో ఎదురుగా వున్న అద్దంలో శరత్‌ని చూస్తూ తలదించుకుంది.

రూమ్ తాళం తీస్తూ, ''కమిన్'' అన్నాడు.

ఒక్కక్షణం తటపటాయిస్తూనే లోపలికి అడుగుపెట్టింది శ్రావ్య. ఏ.సి. ఆన్‌చేసి వుంచాడేమో కూల్‌గా అయిపోయింది రూమంతా.

అతను తలుపు లాక్ చేసివస్తూ ''కూర్చో'' అన్నాడు మొహమాటంగా నిలబడ్డ శ్రావ్యని చూస్తూ.

చిన్నతనం నుండి గిరిగీసుకుని పెరిగిన శ్రావ్య తనేదో తప్పు చేస్తున్నాననే ఫీలింగ్. ఇలా రావడం చాలా తప్పు. ఎలా చెప్పాలతనికి. అసలే కోపంగా ఉన్నాడు. అర్థం చేసుకుంటాడా?

''ఏం తింటావ్?'' అతను మెనూ కార్డ్ చూస్తూ అడిగాడు.

''ఏం వద్దు. మనం మా ఇంటికి వెళ్దాం.'' ధైర్యం

## సాయి భవిష్యత్



మొత్తం మీద సాయికుమార్ కెరీర్‌కి సవాల్‌గా నిలిచే చిత్రంగా 'ఈశ్వర్ అల్లా'ను చెప్పుకుంటున్నారు ఇండస్ట్రీ జనం. 'పోలీస్ స్టోరీ' తర్వాత సాయికుమార్‌కి ఒక్క హిట్ కూడా లేదు. సాయికుమార్ హీరోగా మరికొంత కాలం నిలబడాలంటే అర్జంట్‌గా అతడికో హిట్ కావాలి. హిట్ కొట్టే ప్రయత్నంలో ఖర్చుకి వెనుకాడకుండా అతడు తన తమ్ముడి దర్శకత్వంలో సినిమా నిర్మిస్తూ, ప్రస్తుతం 'ఫామ్'లో వున్న హీరోయిన్ సౌందర్యను బ్రతిమలాడి, బామాలి మరీ తన సినిమాలో నటించేందుకు ఒప్పించాడు. ఒకవేళ 'ఈశ్వర్ అల్లా' ఫ్లాప్ అయితే ఏమవుతుంది? అని సినిమా పరిశీలకులను ప్రశ్నిస్తే, వాళ్లు చెప్పిన జవాబు 'నిన్నటి భానుచందర్‌లా సాయికుమార్ తెరమీద కనిపించకుండా పోతాడు. అయితే అతడికి దేవుడిచ్చిన వరం గాత్రం వుంది కాబట్టి సాయికుమార్ వాయిస్ మాత్రం మనం వినవచ్చు' అన్నారు. చూద్దాం! ఈశ్వర్ అల్లా చిత్రం సాయికుమార్‌ని తెరమీద నిలబడేలా చేస్తుందో లేక తెర వెనుకకు వెళ్లిపోయేలా చేస్తుందో...వెయిట్ అండ్ సీ!

-జె.వి.బాబు

తెచ్చుకొని అనేసింది.

అతను అదోలా చూసి మెనూ చూడ్డంలో మునిగిపోయాడు. ఫోన్ ఎత్తి 'ఒకటి హనీమూన్ స్పెషల్ ఐస్‌క్రీమ్' అని చెప్పాడు.

శ్రావ్య ఎంత తొందరగా ఇక్కడి నుండి వెళ్దామా అన్నట్టు ముడుచుకొని కూర్చుంది.

''ఏవిటి! చలివేస్తోందా? ఏ.సి. ఆఫ్ చెయ్యనా?''

''ఫర్వాలేదు. మనం ఇంటికి...'' అతని ముఖం చూస్తే మరి మాట రాలేదు ఆమెకు.

''నేను మీ ఇంటికి వెళ్ళి మీవాళ్ళతో చెప్పేసి వచ్చాను. కాలేజికి వెళ్ళి కలుస్తానని. ఇంకా భయమా నీకు చెప్పు.'' కాస్త గట్టిగానే అన్నాడు.

''కానీ... ఇలా.. మీతో ఒంటరిగా ఎవరైనా చూస్తే...''

''ఏవిటసలు. ఎవరో విలన్ ఎత్తుకొచ్చినట్టు భయపడతావ్. నేను నీకు తాళికట్టిన భర్తని. తెల్సిందా!''

''అవుననుకోండి. ఎవరికి చెప్పకుండా...''

''అంటే అందరికి చెప్పి అందరి పర్మిషన్ తీసుకుని నిన్ను ముట్టుకోవాలా? అసలిది చెప్పు ముందు. నేనంటే ఇష్టమా? కాదా? లేక ఎవరినయినా నీ మనసులో...''

''ఛ.. ఛ... అదేం లేదు. అంత అన్యాయంగా మాట్లాడొద్దు.'' వెక్కిళ్ళు పెడుతూ అంది.

''అబ్బ! పిలిస్తే పలుకుతాయి మీ ఆడవాళ్ళకి కన్నీళ్ళు. నీళ్ళకుండ నెత్తిమీద వున్నట్టు. ఛ... వూరుకో. ఉట్టినే అన్నానుగానీ కళ్ళు తుడుచుకో.'' కర్చీఫ్‌తో కళ్ళు తుడుస్తూ అన్నాడు.

ఇంతలో బెల్ కొట్టాడు బేరర్.


శరత్ ఆమెని వదిలి వెళ్ళి తలుపు తీశాడు.

బేరర్ ఐస్‌క్రీమ్ టేబిల్‌పైన పెట్టేసి... ''ఎనీథింగ్ మోర్ సార్.'' అన్నాడు.

''అయ్ విల్ టెల్ యూ లేటర్.'' అన్నాడు.

అతను వెళ్ళిపోయాడు.

శరత్ శ్రావ్య భుజం చుట్టూ చెయ్యి వేస్తూ ''దా ఐస్‌క్రీమ్ తిను.'' మృదువుగా నడిపిస్తు అన్నాడు.




మెల్లగా మాటల్లో పెట్టి భార్యని లైన్లోకి లాగాలని తెలిసింది శరత్‌కు. కోప్పడితే మొదటికే మోసం రావచ్చు.

అమాయకంగా కనపడుతున్న శ్రావ్య అతన్ని మరింత మత్తెక్కించసాగింది. చిన్నపిల్లలకి తినిపిస్తున్నట్లుగా శ్రావ్యకి తినిపిస్తూ మధ్యలో అతను తినసాగాడు.

అతని ప్రేమకి ఐస్‌క్రీమ్‌లా కరిగిపోసాగింది శ్రావ్య.

• • •

''శ్రావ్యా! ఈబుక్ తిరగేస్తుండు. పది నిముషాల్లో స్నానం చేసి వస్తాను. ఇద్దరం మీ ఇంటికి వెళ్దాం. ఓకే.'' అన్నాడు శ్రావ్యని కన్విన్స్ చేస్తూ.

ఆమెకి ఇంటికి వెళ్దాం. అన్నమాటలే వేయి ఏనుగుల బలం ఇచ్చాయి.

శరత్ లేచి వెళ్ళి రేడియో ఆన్ చేసి స్లోవాయిస్ పెట్టి బాత్‌రూమ్‌లోకి వెళ్ళాడు.

అనాసక్తిగా ఫిలింఫేర్ తిరగేస్తూ కూర్చుంది. అర్థగంటయినా బయటకి రాలేదు శరత్. ముట్టుకుంటే కందిపోయేలా వున్న తెల్లటి బెడ్‌షీట్స్ వేసివున్న డబుల్‌కాట్ చూడగానే నిద్ర ముంచుకొస్తున్నట్లనిపించింది శ్రావ్యకు. అనుకోకుండానే పక్కమీద వాలింది. మగతగా నిద్ర.

''శ్రావ్యా! టవల్ మర్చిపోయాను. ప్లీజ్ ఇటివ్వు.'' బాత్‌రూమ్‌లో నుండి శరత్ కేకపెట్టాడు. కలలో నడుస్తున్నదానిలా వెళ్ళి మంచంమీద వున్న టవల్ తీసుకుంది. ''ఇదిగో'' తలుపు మీద కొడుతూ అంది. హఠాత్‌గా తలుపు తెరిచి శ్రావ్య చెయ్యి పట్టి ఒక్క ఉదుటున లోపలికి లాగాడు. ఈ హఠాత్ పరిణామానికి మత్తు పూర్తిగా వదిలినట్లయింది.

''ఛ... వదలండి.'' అంది తన నడుము చుట్టూ బిగిసిన అతని చేతుల్ని తప్పిస్తూ.

''ప్లీజ్.. శ్రా...వ్యా! ఈ ఒక్కసారి నామాట విను.'' అంటూ షవర్ కిందకి ఇద్దరూ వచ్చేలా జరిపాడు. గోరువెచ్చని నీళ్ళు జల్లుగా వచ్చి మీద పడుతూంటే చెయ్యి అడ్డం పెడుతూ ''అరె.. నా బట్టలు తడిస్తే.. ఇంకో జత కూడా లేదు. వదలండి. ప్లీజ్.''

ఆమె మాటలేం వినిపించుకోలేదు శరత్. మరింత తిప్పాడు షవర్‌ని. జలజలా జల్లుగా రాసాగాయి నీళ్ళు. ఈసారి పూర్తిగా తడిసి ముద్దయింది శ్రావ్య. తడిసిన ఆమె ఒంపుసొంపులు తనవితీరా చూస్తూ మరింత దగ్గరికి లాక్కుని మెడపైన తన పెదవులుంచాడు.

''మా బామ్మకి తెలిస్తే చంపేస్తుంది. ప్లీజ్ వదలండి శరత్.'' గింజుకుంటూ అంది. కౌగిలిని మరింత బిగించాడే తప్ప వదల్లేదు. మీకు దణ్ణం పెడతాను. వదలండి. మా ఇంట్లో తెలిస్తే చంపేస్తారు. ప్లీజ్...'' అతను వినిపించుకునే స్థితిలో వుంటేగా! అతని చేతులు ఆమె అందాల్ని తడుముతున్నాయి. అతని ఒంట్లోని రక్తం వెయ్యి వోల్టుల విద్యుత్‌లా ప్రవహిస్తోంది. అతని చేష్టలకి ఆమెలోని ఆడతనం నాగస్వరం విన్న నాగినిలా నిద్రలేచింది. ఏదో కావాలన్న తపన. అయినా భయం. కావాలి... వద్దు... అనే

సంశయం. పుట్టి పెరిగిన పరిస్థితులు, ఆడపిల్లగా వారించాలనే ఆత్రుత. జరగబోయేది తప్పని, ఇంట్లో వాళ్ళకి తెలియకుండా ఇలా రావడం నేరం అనీ అను కునేసరికి చెప్పలేనంత భయం వేసింది. బామ్మని తల్చుకుంటూనే స్పృహ తప్పింది.

తనకి అనుకూలంగా మారి, మరు నిమిషంలోనే తన చేతుల్లో వాలిపోతున్న శ్రావ్యని గట్టిగా పట్టు కుంటూ ''అరె.. శ్రా..వ్యా! ఏమయింది.'' అన్నాడు గాబరాగా. శ్రావ్య మాట్లాడలేదు. రెండు చేతుల మీదుగా ఎత్తుకుని తీసుకువచ్చి మంచంమీద పడుకో బెట్టాడు. అతనిలోని ఉత్సాహం, కోరిక ఒక్కక్ష ణంలో ఎగిరిపోయాయి. అమాయకంగా మంచం మీద పడివున్న శ్రావ్యని చూస్తే అతనికి తనమీద తనకే అసహ్యం వేసింది. ఛ.. ఛ.. నిజంగా ఎంత తొందరప డ్డాడు తను. అతనిలో పశ్చాత్తాపం మొదలయింది. టవల్‌తో శ్రావ్య తలని తుడుస్తూ ''శ్రావ్యా'' అన్నాడు మృదువుగా. రెండునిమిషాల తర్వాత కళ్ళు తెరిచింది.

''ఇప్పుడెలా వుంది?'' ఆదుర్దాగా అడుగుతున్న శర త్‌ని కన్నీటి కళ్ళతో చూసింది.

ఆమె కన్నీటిని గుర్తించి ''ఛ.. ఊరుకో. ఏం జరగ లేదుగా. నీ ఇష్టప్రకారమే.. మీ పెద్దలు పెట్టిన ముహూర్తానికే నిన్ను నా స్వంతం చేసుకుంటాను. ఏం గాబరా పడకు. సరేనా. లే. ఇంటిదగ్గర దించు తాను.'' మృదువుగా అంటున్న అతని మాటలు ఆమె చెవులకి ఎంతో ఇంపుగా వినిపించాయి. మెల్లగా లేచి కూర్చుంది. 'ఎలా ఇంటికెళ్ళడం' పూర్తిగా తడి సిపోయిన తన బట్టలు చూసుకుంటూ అనుకుంది. అతను అది గమనించినట్లుగా ''ఆ బట్టలిటివ్వు. వన్ అవర్‌లో లాండ్రీ డెలివరీ వుంది. ఇమ్మని చెప్తాను.'' అన్నాడు.

''మరి నేనేం కట్టుకోను.'' మర్చిపోయిన భయం మళ్ళీ చోటుచేసుకుంది ఆమెలో. అతను తన సూట్ కేస్ తెరిచి తన ఫ్యాంట్, షర్ట్ అందిస్తూ- ''ఇవి మార్చుకురా బాత్‌రూమ్‌లో.'' అన్నాడు.

కృతజ్ఞతగా చూసిందతనివైపు.

• • •

కారుని దిగి జంటగా లోపలికి వస్తున్న శ్రావ్య, శరత్ లనీ అదోలా చూసింది బామ్మగారు. మనమరాలి ముఖంలో కంగారు ఆమె గమనించకపోలేదు.

శరత్‌తో అలా వెళ్ళడం తప్పనే ఆలోచనే సరిగా వుండనివ్వడంలేదు శ్రావ్యకు. 'సూటిగా, ఎక్సరేలాటి కళ్ళతో చూస్తున్న బామ్మకు తను సమాధానం చెప్ప లేదు.' అనుకుంటూ వడివడిగా లోపలికి వెళ్ళిపో యింది.

అల్లుడితో బాతాఖానీ కొడుతూ చాలాసేపు కూర్చు న్నాడు శ్రావ్య నాన్న ఆనందరావు. శ్రావ్య ముభావం ఆ ఇంట్లో అందరికీ అనుమానాన్ని రేకెత్తించసాగింది.

• • •

ఆరాత్రి పడుకోబోతూంటే హాల్లోనుండి తల్లి, తండ్రి, బామ్మ మాట్లాడుకోవడం క్లియర్‌గా వినప డింది శ్రావ్యకి.

''పరీక్షలూ, గాడిదగుడ్డూ అంటూ ఇంకా కార్యాన్ని వాయిదా వెయ్యడం మంచిది కాదురా ఆనందం. ఎల్లుండి మంచిరోజు. బావుంది. ముహూర్తం పెట్టించు. అల్లుడెలాగూ ఊళ్ళోనే వున్నాడు కదా! రేపే వెళ్ళి మన పంతులుగార్కి చెప్పు. పూలకీ, స్వీట్స్‌కీ ఆర్డరివ్వు.'' బామ్మ గొంతులో స్థిరత్వం. తను చెప్పేదానికి తిరుగులేదనట్లుగా. నాన్న, అమ్మ కూడా 'సరే' అంటూ ఒప్పుకున్నారు.

''రెండు రోజుల్లో ముహూర్తం పెట్టించకపో యావో అప్పుడు చెప్తా నీపని.'' అంటూ కారు దిగు తూంటే శరత్ హెచ్చరిక గుర్తొచ్చింది.

'శరత్‌కు చెప్తే హేపీగా ఫీలవుతాడు.' అనుకుంది. కలల్లో తేలిపోతున్న శ్రావ్యకి కంటిమీద కునుకన్నదే లేకుండా అయ్యింది ఆ రాత్రి శివరాత్రి.

• • •

శోభనం రాత్రి- పాలగ్లాసుతో అడుగుపెట్టిన శ్రావ్యను దగ్గరకు లాక్కుంటూ ''ఏం చెప్పి ఒప్పిం చావ్! మీవాళ్ళను?'' అన్నాడు గుసగుసగా.

''ఏం చెప్పకుండానే ఒప్పించాను.'' అంది నవ్వుతూ.

''అంటే...?''


''మీ దగ్గర నుండి వచ్చాక మౌనంగా వుండిపో యాను. నా మౌనాన్ని వాళ్ళు వేరేగా అర్థం చేసుకుని వెంటనే ముహూర్తం పెట్టించారు.'' అంది గర్వంగా నవ్వుతూ.

''మొన్నటిలా పడిపోతావా?'' అన్నాడు అతను నవ్వుతూ.

''పెద్దలు పెట్టిన ముహూర్తానికి బలం ఎక్కువ. అలా ఏం జర గదు.'' అంటూ అతన్ని అల్లుకుపో యింది.

★

## పెరిగే వెంట్రుకలు



మనిషి శరీరం మీద వెంట్రుకలు రోజుకు 0.21మి.మి నుండి 0.45మి.మి వరకు పెరుగుతా యని తేల్చారు. వెంట్రుకలను క్యాపిలరీ ట్యూబ్‌లోకి చొప్పించి మార్క్ చేసుకోవటం ద్వారా ఇలా కొలవగ ల్గుతారు.

కేశ కుహరాలు రెండు రకాలైన స్థితులకు లోనవు తుంటాయి. చైతన్య పూరితమైన స్థితి మొదటిదైతే, దీనివల్లనే ప్రతివారిలోనూ రోజుకు కనీసం 50 వెంట్రుకలు రాలిపోతుంటాయి. ఇది సహజం. మనిషి జీవిత కాలంలో జుట్టు 20-30 సంవత్స రాల మధ్య అధికంగా పెరుగుతుంది.

## ముస్సోలినీ కారు

ఈమధ్య లండన్‌లో నల్లగా నిగనిగలాడే ఓ ఖరీదైన అందాల కారు వేలం పాటలో 3లక్షల 70వేల 8వందల డాలర్లకు అమ్ముడుపోయింది. ఆ కారును ఎవరో అజ్ఞాతవ్యక్తి టెలిఫోన్లో పాడుకున్నాడు. అది అంత ఖరీదు పలకడంలో ఓ చిన్న కథ వుంది. రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు హిట్లర్, ఇటలీ నియంత ముస్సోలినీతో పాటు ఈ కార్లో ఇటలీ పర్య టించాడు. 1938 సంవత్సరం మే నెలలో హిట్లర్ రాకను పురస్కరించుకొని ముస్సోలినీ కారును ప్రత్యే కంగా తయారుచేయించాడు. దీనిపై నాజీ ప్రభుత్వం, ఇటాలియన్ ప్రభుత్వం గుర్తులు కూడా ప్రముఖంగా ముద్రించబడ్డాయి.

-జి.రమణ (పెద్దాపూర్)

